# మహాప్రసాదం మారింది

- లడ్డూ, శ్రీవారి అన్న ప్రసాదాల రుచి మారింది
- కర్ణాటక నందిని నెయ్యికి అర్డర్..


**టీ మీడియా, సెప్టెంబర్ 25,తిరుమల:** లడ్డు మారింది. నెయ్యిలో నాణ్యత లడ్డుతో పాటు శ్రీవారి అన్న ప్రసాదాల రుచిని మార్చింది. నెయ్యి కల్తీతో లడ్డు ప్రసాదం అపవిత్రం అయిందన్న దుమారం భక్తుల్లో ఆందోళనకు గురి చేయడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అలెర్ట్ అయ్యింది. శ్రీవారి మహా ప్రసాదంలో క్వాలిటీని పెంచింది. వెంకన్న ప్రసాదం మహా అద్భుతంగా ఉందన్న సంతృప్తిని కలిగించింది.

**లడ్డూ రుచి ఎంతో మాధుర్యం..**

తిరుమల లడ్డు.. మహా ప్రసాదంగా కోట్లాది మంది భక్తులు స్వీకరించే లడ్డూ రుచి ఎంతో మాధుర్యం. 310 ఏళ్లు నిండిన ఆ లడ్డు మాధుర్యం ఈ మధ్య కల్తీ నెయ్యితో రుచితప్పిందన్న భావన భక్తుల్లో బలంగా వినిపించింది. అమృత పదార్ధంగా భక్తిరస మాధుర్యాన్ని పంచుతున్న తిరుమల వెంకన్న లడ్డూ లోని నెయ్యి కల్తీ వ్యవహరమే ఇందుకు కారణం అయ్యింది. తిరుమల శ్రీవారి భక్తులకు ఎంతో ఇష్టమైన లడ్డూ ప్రసాదంలో నాణ్యత లేకపోవడానికి నెయ్యి నే కారణమని తేలింది. దీంతో నెయ్యి నాణ్యతను పెంచడం ద్వారా మహా ప్రసాదంలో క్వాలిటీ తీసుకురావాలని టీటీడీ భావించింది. ఈ చర్యనే కాంట్రవర్సీ కారణం అయ్యింది.

**అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డు ప్రసాదం**

వెంకన్న భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డు ప్రసాదం నాణ్యత పై భక్తుల నుంచి వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం చేసింది. శ్రీవారి దర్శనానికి ఎంత ప్రాధాన్యతనిస్తారో అంతే ప్రాధాన్యత ఇస్తున్న శ్రీవారి లడ్డు ప్రసాదం మహా ప్రసాదంగా భక్తులు భావించేలా చర్యలు చేపట్టింది. లడ్డు నాణ్యతపై భక్తుల నుంచి పిర్యాదులు, విమర్శలకు టీటీడీ చెక్ పెట్టే ప్రయత్నంలో సక్సెస్ అయింది. తిరుమలలో ప్రక్షాళన షురూ చేసిన సర్కార్ లడ్డు తయారీలో



నాణ్యతకు పెద్ద పీట వేసింది. లడ్డు తయారీ కి వినియోగించే నెయ్యిలో నాణ్యత లేదని పోటు సిబ్బంది కూడా ఈవో దృష్టికి తీసుకుని రావడంతో నెయ్యి సరఫరా మారింది. నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టిన టీటీడీ సమూల మార్పులు చేసింది. లడ్డు తయారీకి వినియోగించే ముడి సరుకులలో నాణ్యత తోపాటు స్వచ్ఛమైన నెయ్యి ని కొనుగోలు చేస్తోంది. లడ్డు రుచి, నాణ్యత ను నందిని నెయ్యితో పెంచింది. ఇలా తిరుమల లడ్డు, శ్రీవారి అన్న ప్రసాదాలు నాణ్యత, రుచి పై టీటీడీ మరింత ఫోకస్ పెట్టింది.

**కర్ణాటక నందిని నెయ్యికి అర్డర్..**

కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నెయ్యితో శ్రీవారి లడ్డు ప్రసాదాల్లో క్వాలిటీ పెంచిన టీటీడీ.. 10 లక్షల కేజీల నందిని నెయ్యి కొనుగోలుకు కేఎంఎఫ్ కు ఆర్డర్ ఇచ్చింది. షెడ్యూల్ ప్రకారం కర్ణాటక నుంచి తిరుపతికి నందిని నెయ్యి ట్యాంకర్ల ద్వారా చేరుతోంది. ఇలా భక్తకోటికి అమృత పదార్ధంగా భక్తి రసం ఆధ్వర్యంలో పంచుతున్న తిరుమల వెంకన్న లడ్డు కు దాదాపు 310 ఏళ్ల చరిత్ర ఉంది. 1715 లో తిరుమలేశుడికి శ్రీవారి ప్రసాదం అందుబాటులోకి రాగా 15వ శతాబ్దం నుంచే శ్రీవారి ప్రసాదం వడ భక్తుల కడుపు నింపేది. ఇలా శ్రీహరి ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యత ఉండగా భక్తకోటికి ప్రీతిపాత్రమైన లడ్డూ నైవేద్యమంటే తిరుమలేశునికీ కూడా ఎంతో ఇష్టమైనది.

**తొలినాళ్లలో బూందీ ప్రసాదం**

ఇలా శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని 1803లో అప్పటి మద్రాసు ప్రభుత్వం తొలిసారిగా ఆలయంలో బూందీ ప్రసాదాన్ని ఇవ్వడం ప్రారంభించింది. ఇదో చారిత్రక ఆధారం కాగా అప్పటి నుంచే ప్రసాదాలు కూడా విక్రయించే వారన్న ప్రచారం ఉంది. పల్లవుల కాలం నుంచే ప్రసాదాల పరంపర మొదలయ్యిందని చరిత్ర చెబుతోంది. అప్పట్లోనే శ్రీవారికి సంధి నివేదనలు గా నైవేద్య వేళలు ఖరారు కాగా ఈ సమయాల్లోనే భక్తులకు ప్రసాదాలు పంచేవారనీ తెలుస్తోంది. ఆ రోజుల్లో కొండమీద భోజన సదుపాయం లేకపోవడంతో ప్రసాదాలే భక్తుల ఆకలి తీర్చేవన్న ప్రచారం కూడా ఉండగా భక్తులకు అందజేసే ప్రసాదాన్ని తిరుప్పొంగం ఆ తర్వాత సుఖీయం మనోహరపడి ఇలా ప్రసాదాలను ప్రవేశ పెట్టారు. వీటిలో వడ తప్ప మరేవీ ఎక్కువ రోజులు నిల్వ ఉండేవి కాక పోవడంతో వడకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది.

**దిట్టం రూపొందించిన టీటీడీ**

ఇక, 1940 నుంచే భక్తుల చేతికి లడ్డూ అందింది. 1933లో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి ఏర్పాటైన తరువాత ఆలయంలో ప్రసాదాల వితరణ, విక్రయ కార్యక్రమాలను పెంచగా 1940 నుంచి బూందీని లడ్డుగా మార్చి భక్తులకు అందజేయడం అమల్లోకి వచ్చింది. లడ్డూల తయారీకి వాడాల్సిన సరుకుల మోతాదును దిట్టం అనే పేరుతో 1950లో తొలిసారిగా టీటీడీ ధర్మకర్తల మండలి ఖరారు చేసింది. దిట్టం పరిమాణాలను ఖరారు చేసిన టిటిడి ఆలయ అవసరాలతోపాటు పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా దిట్టాన్ని పెంచుతూ వస్తోంది. 2001లో సవరించిన దిట్టాన్ని అనుసరిస్తున్న టిటిడి లడ్డు ప్రసాదాన్ని తయారు చేస్తుంది. భక్తులకు మాధుర్యాన్ని అందించే లడ్డూ తయారీ కోసం చిన్న లడ్డూకు రూ. 48 వరకు ఖర్చు చేస్తున్న టీటీడీ రూ. 50 లకు విక్రయిస్తోంది.

**తిరుమల లడ్డూకు పేటెంట్**

ఇక పోటులో దిట్టం ప్రకారం 5100 లడ్డూలు తయారు చేయడానికి మొత్తం 803 కేజీల ముడి సరుకును వినియోగిస్తున్న టీటీడీ ఆవు నెయ్యి 165 కేజీలు, శెనగపిండి 180 కేజీలు, చక్కెర 400 కేజీలు, ముంత మామిడిపప్పు 30 కేజీలు, ఎండుద్రాక్ష 18 కేజీలు, కలకండ 8 కేజీలు, యాలకులు 4 కిలోలు వినియోగిస్తోంది. టీటీడీ తయారు చేసే లడ్డూ మరెక్కడా తయారు చేయకుండా పేటెంట్ హక్కులు కూడా దక్కించుకుంది. భక్తులకు అందజేసే ఉచిత లడ్డు కాకుండా మూడు రకాల లడ్డూలను టిటిడి తయారు చేస్తోంది. రోజూ దాదాపు 15 మెట్రిక్ టన్నుల నెయ్యిని వినియోగిస్తూ మూడు నుంచి మూడున్నర లక్షల లడ్డూలను తయారు చేస్తున్న పోటులో 600 మందిని సిబ్బంది గుమ గుమలాడే లడ్డు ప్రసాదాన్ని తయారు చేస్తోంది. 100 మంది కాంట్రాక్ట్ సిబ్బంది మరో 500 మంది శ్రీవైష్ణవులు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని, శ్రీవారికి నైవేద్యాలను సాంప్రదాయబద్ధంగా తయారు చేస్తున్నారు. ఇలా ఇప్పుడు లడ్డులో నాణ్యతను పెంచిన టిటిడి క్వాలిటీ నెయ్యి వాడటం లేదన్న ఆరోపణలకు చెక్ పెట్టింది.

**టెండరింగ్ ద్వారా స్వచ్ఛమైన నెయ్యి కొనుగోలు**

ఈ టెండరింగ్ ద్వారా స్వచ్ఛమైన నెయ్యిని ప్రొక్యూర్ చేసుకుంటున్న టీటీడీ ఏటా 5 వేలకు పైగా మెట్రిక్ టన్నుల నెయ్యిని వినియోగిస్తుంది. దీంతో లడ్డు తయారీలో నాణ్యతను పెంచిన టిటిడి ప్రతి నెల 1.10 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయిస్తోంది. ఏటా రూ 500 కోట్ల ఆదాయాన్ని గడిస్తోంది. దీంతో తిరుమల లడ్డూ ఎవర్గ్రీన్ అన్నట్లు కల్తీ వివాదానికి చెక్ పెట్టేలా నాణ్యతను పెంచడమే కాదు వెంకన్నను దర్శించుకున్న భక్తులకు అడిగినన్ని లడ్డూలను అందుబాటులోకి తెచ్చింది. స్వచ్ఛమైన నెయ్యితో తయారవుతున్న లడ్డుకు మరింత ప్రాశాస్త్యాన్ని తీసుకురా గలిగింది. లడ్డూలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు కలిపారనే వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం భక్తులపై పడకుండా స్వచ్ఛమైన నేతి వాడకంతో శ్రీవారి మహా ప్రసాదం గుమగుమలాడేలా చేసింది. నిత్యం శ్రీవారిని సగటు రోజూ దర్శించుకునే 70 వేల మందికి పైగా భక్తుల మన్ననలు టీటీడీ పొందుతోంది. రోజువారీగా లడ్డూను కొనుగోలు చేస్తున్న భక్తకోటి నాణ్యత పెరిగిందన్న సంతృప్తిని వ్యక్తం చేస్తోంది.

**ఏమాత్రం తగ్గని లడ్డూ డిమాండ్..**

ఒకవైపు తిరుమల లడ్డూ పై కల్తీ వివాదం నడుస్తుండగానే లడ్డూకు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది. లడ్డూలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు కలిపారనే వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం ప్రపంచ వ్యాప్తం గా చర్చకు దారితీసినా ప్రతిరోజూ దర్శనం కోసం వచ్చే కొండకు వచ్చే భక్తులు పెరుగుతున్నట్లే లడ్డుకు డిమాండ్ పెరుగుతుంది. ఎప్పటిలాగే లడ్డూను కొనుగోలు భక్తుల రద్దీ కంటిన్యూ అవుతోంది. గత నాలుగు రోజుల్లో 14 లక్షలకు పైగా తిరుపతి లడ్డూలు భక్తులకు చేరాయి. సెప్టెంబర్ 19న 3.59 లక్షల లడ్డూలను విక్రయించినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఇక సెప్టెంబర్ 20న 3.17 లక్షలు, 21న 3.67 లక్షలు, 22న 3.60 లక్షల లడ్డూలు అమ్మకాలు జరిగాయి. ఇలా టీటీడీ గణాంకాలు ప్రకారం రోజువారీ సగటున దాదాపు 3.50 లక్షల లడ్డూలను భక్తులకు టీటీడీ విక్రస్తోంది. కల్తీ నెయ్యి వివాదం ఉన్నా ప్రస్తుతం స్వచ్ఛమైన నెయ్యితో తయారవుతున్న లడ్డూల అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపలేదన్న అభిప్రాయం భక్తుల కొనుగోలు స్పష్టం చేస్తోంది.

# దసరాకు ఇందిరమ్మ కమిటీలు

- విధివిధానాలు రూపొందించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 25,హైదరాబాద్:** దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు.పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా%ూ% అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు.రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## బిజెపి సభ్యత్వ నమోదు

**-ఇన్చార్జి వారణాసి కల్పన**



**టీ మీడియా, సెప్టెంబర్ 25, వనపర్తి బ్యూరో :** బిజెపి ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మెంటేపల్లి, కడుకుంట్ల ఇన్చార్జి వారణాసి కల్పన పాల్గొనడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేసుకోవటం అవసరమని నమోదు ద్వారా సంక్షేమ పథకాల గురించి తెలుస్తుంది. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయుష్మాన్ భారత్ , విశ్వకర్మ యోజన స్కీం, పీఎం ఆవాస్ యోజన ద్వారా కోటి మందికి లబ్ధించే కోరుతుందని మహిళల కోసం మహిళా సంఘాలకు రుణాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ లక్షధికారి కావాలనే తలంపుతో మోడీ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి , వనపర్తి మండల అధ్యక్షుడు వెంకటేష్ ,శక్తి కేంద్ర ఇన్చార్జులు మెంటేపల్లి తిరుపతయ్య, వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు అంజి ,తిరుమలేష్, సోమన్న ,రాములు , నరేష్, సత్యం శ్రీనివాసులు, రమేష్ రాజు ,మల్లేష్ ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను విమర్శించే

**-నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదు**



**టీ మీడియా, సెప్టెంబర్ 25, గోదావరిఖని ప్రతినిధి:** సింగరేణి కార్మికులకు సంస్థ నికర లాభంలో 33% చెల్లిస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటించిన విధంగా కార్మికులకు చెల్లించాలని కేటీఆర్ మాట్లాడితే వారిపై మక్కాన్సింగ్ చేసిన విమర్శలను ఖండిస్తున్నామని కేటీఆర్ ను విమర్శించే స్థాయి నైతిక హక్కు మక్కాన్సింగ్ కు లేదని అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణను మరిపించే విధంగా తట్ట చమ్మస్తోనే కార్మికుల డ్రెస్ తో అసెంబ్లీలోకి వెళ్లిన మక్కాన్సింగ్ సింగరేణి కార్మికుల పట్ల వారి సంక్షేమం కోసం పట్టింపు లేదన్నారు సింగరేణిలో వచ్చిన లాభాలను కార్మికులకు చెల్లించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. లాభాల వాటా 33% చెల్లించాలని ధర్నాలు చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన బెదిరేది లేదన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వందలాది కేసులను ఎదుర్కొని జైలుకు వెళ్లిన చరిత్ర తమది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, కృష్ణవేణి, అంజలిదేవి,విజయ, నాయకులు మురళీధర్ రావు, దేవరాజ్, తిరుపతి, మొగిలి, శ్రీనివాస్, జాయిద్ పాషా, శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రాజేశం, కౌటం బాబు, జడ్సన్, ప్రశాంత్కుమార్,మల్లయ్య,కృష్ణ, సంధ్యారెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్, రాములు స్వప్న, వెంకటేష్, చిప్పరాజేష్, ఓదెలు, లక్ష్మీ రమాదేవి పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్

**-ప్రారంభించిన ఎమ్మెల్యే,మేయర్**



**టీ మీడియా,సెప్టెంబర్ 25, గోదావరిఖని :** మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ బంగి అనిల్ కుమార్ తో కలసి బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకా%శీ%క్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయించి అనేక ప్రోత్సాహకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు.అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని అన్నారునగర పాలక సంస్థ కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి విజయా రాణి క్యాంటీన్ నిర్వాహకులు పదిహేడవ డివిజన్ కు చెందిన సంతోషి మాత స్లమ్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులు సుహాసిని, దీపిక,రాధలను అభినందించి శుభాకాంక్షలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బొంతల రాజేష్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య,పెద్దెల్లి ప్రకాష్, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు,ఇ ఇ.రామన్,డి ఇ లు.జమీల్,హన్మంతు నాయక్,ఆర్ ఐ శంకర్ రావు,మెప్మా టి ఎం సి. ఊర్మిళ,సి ఓ లు శ్వేత, స్వరూప,స్వప్న,సి ఎల్, ఆర్,పి కవిత,నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయలేక అరెస్టులు

**- సునీల్ వాల్మీకి**



**టీ మీడియా, సెప్టెంబర్ 25, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వంలో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి నీ అక్రమ అరెస్టు చేయించిన సీఎం రేవంత్ , వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి. ఆరు గ్యారంటీ లు అమలు చేయలేక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం సునీల్ వాల్మీకి నీ వనపర్తి టౌన్ పోలీసు స్టేషన్ లో అక్రమ నిర్బంధం చేసి దుర్భాషలడిన పోలీసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు ఇష్ట రాజ్యాంగం అనుసరిస్తూ కాంగ్రెస్ నాయకులు లాగ పోలీసులు ప్రవర్తిస్తూ వనపర్తి టౌన్ పోలీసు స్టేషన్ లో నిర్బంధించారు. దీనిని తీవ్రంగా బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం.ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే నియోజకవర్గంలో చెరువులు తిరుగుతూ గోపాల సముద్రం చెరువు దగ్గర మా నాయకుడు నిరంజన్ రెడ్డి మీద అబద్ధపు ఆరోపణలు చేశారు. దాని మీద సోషల్ మీడియా లో పోస్ట్ మీద కామెంట్ చేసి ప్రశ్నిస్తే ఎమ్మెల్యే పోలీసుల చేత నిర్బంధం చేసి దుర్భాషలు ఆడించారు. మా నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అడుగుజాడల్లో ప్రజల తరపున ప్రశ్నిస్తూ ఉంటాము. హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా మీ చేత తనాన్ని ఎండగడుతూ ఉంటాము.రాష్ట్రంలో ప్రజలు మి నాయకుడిని మాట్లాడే భాషను తట్టుకోలేక మీరు ఇదే విధంగా అక్రమ అరెస్టులు చేస్తే రాష్ట్రంలోని స్టేషన్లు కానీ జైలు కానీ సరిపోవు.టౌన్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వనపర్తి బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు గిరి, సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, హేమంత్ ముదిరాజ్, జోహబ్ హుస్సేన్, మోహన్ యాదవ్, నవీన్ కుమార్ చారి, ఆలీం, చిట్యాల రాము, రామస్వామి పాల్గొన్నారు.

## మానవత్వం మంట కలిసింది..

**-మృతదేహాన్ని అడ్డుకున్న ఇంటి యజమానులు..!**



**టి మీడియా, సెప్టెంబర్ 25,హుజూరాబాద్ :**

కరీంనగర్ జిల్లాలో హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. ఓ వైపు భర్త అంత్యక్రియల కోసం సాయం చేయాలని వేడుకోలు.. మరో వైపు అద్దెకు ఉంటున్న ఇంట్లో ఇంటి యజమాని రానివ్వకపోవడంతో రోడ్డు మీదనే మృతదేహంతో నిరీక్షణ. చివరికి ఊరు బయట ఉంచి ఇద్దరు కూతుళ్ళతో కలిసి వేడుకుంటున్న దృశ్యం పలువురిని కలచివేసింది.కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం దర్మరాజుపల్లి గ్రామం లో కోట లక్ష్మణ్, ప్రేమలత అనే దంపతులు ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. కూలీ పని చేసుకుంటూ ఉన్నంతలో ఇద్దరు కూతుళ్ళకు వివాహం చేశారు. ఉన్నట్టుండి అకస్మాత్తుగా లక్ష్మణ్ కింద పడిపోవడంతో గ్రామస్థుల సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి లక్ష్మణ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో గ్రామానికి మృతదేహాన్ని తీసుకువచ్చిన అనంతరం ఇంటి యజమాని ఇంట్లోకి మృతదేహాన్ని అనుమతించలేదు.దీంతో ఊరి బయట ఒక చిన్న టెంట్ ఏర్పాటు చేసి మృత దేహాన్ని ఉంచింది మృతుని భార్య. ఈ సందర్భంగా తన భర్త అంత్యక్రియలకు సాయం చేయాలని కోరుతున్న దృశ్యాన్ని చూసి పలువురు కంట తడి పెట్టారు. చివరికి కొందరు గ్రామస్తులు కనికరించడంతో వారి సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు. కొడుకులు లేకపోవడంతో కూతుళ్ళు దహన సంస్కారాలు పూర్తి చేశారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ఎలిగేటి శ్రీవాణి



**టీ మీడియా, సెప్టెంబర్ 24,ఎండపల్లి :** మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని జగిత్యాల జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ రెండు వేల ఇరవై నాలుగుక్రిడల్లో భాగంగా లోఈనెల 24, వ తేదీన జరిగిన జిల్లా స్థాయి అండర్-17 బాలికల వాలీబాల్ పోటీలలో ఎండపల్లి గ్రామానికి చెందిన ఎలేటి శ్రావణి ఎంపిక అయ్యారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీవాణి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్నా విద్యార్థిని పాఠశాలకు గ్రామనికి ఎంతో గర్వకారణం అని ఇంకా పై స్థాయిలలో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ కృష్ణవేణి తదితరులు విద్యార్థిని ని అభినందించారు.

## ఉచిత శిక్షణ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా,సెప్టెంబర్ 25,గోదావరిఖని :**

ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ విశ్వ భారతి హై స్కూల్ లో శ్రీ హనుమాన్ అకాడ ఉచిత శిక్షణ ను బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, నిర్వాకులు (రిపోర్టర్)కంది నాగరాజు,కంది చంద్రయ్య,కంది ఆంజనేయులు,కంది సాగర్,ముత్యాల సాయిరాం,కంది రణధీర్, కీర్తన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి,పెండ్యాల మహేష్, ముచ్చుక్కుర్తి రమేష్,ఈ.రవి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవితాలు నాశనం చేసుకోవద్దు



**టీ మీడియా, సెప్టెంబర్ 25, రామకృష్ణపూర్:** కేతనపల్లి:మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో అడ్వకేట్, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతే బుధవారం ఆర్కేపి పట్టణంలో ప్రధాన కూడలిలల్లో డ్రగ్స్ మీ భవిష్యత్తును చంపేస్తుంది అని తెలిపే వాల్ స్టిక్కర్స్ అతికించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వాలు,పోలీస్ శాఖ,యువత,స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాలు కృషి చేయాలని, సమాజానికి పట్టిన చీడ పురుగు వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు.చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాల బారిన పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం ప్రచారం చేస్తామని ఆయనపేర్కొన్నారు.కార్యక్రమంలో వేల్పుల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్



**టీ మీడియా, సెప్టెంబర్ 25,నిజామాబాద్:** తెలంగాణవ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్న పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల తో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని పోలీస్ సమస్య చట్ట పరిధిలో సమస్య పరిష్కారం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించి సంబంధిత అధికారి కి వారిని కల్పించి మరి వారి పిటిషన్ ఆన్లైన్ చేసి వారికి రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది దానిలో భాగంగా ఉత్తమసేవలు అందించినందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఐదు పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయడం జరిగింది.మొదటి స్థానంలో మహబూబ్ నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ జయమ్మ ఎంపిక కావడం జరిగింది.రెండో స్థానంలో నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ రజిని ఎంపిక కావడం జరిగింది.మూడో స్థానంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ వనిత ఎంపిక కావడం జరిగింది.ఐదో స్థానంలో సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ కవిత ఎంపిక కావడం జరిగింది.బుధవారం రోజున హైదరాబాదులో డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డిజిపి జితేందర్,ఐపిఎస్ సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు.వారిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## అభ్యుదయవాది కి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, సెప్టెంబర్ 25, గోదావరిఖని ప్రతినిధి:** రామగుండం పట్టణంలోని అయోధ్యనగర్ కు చెందిన సంఘ కాంగ్రెస్ నాయకుడు పందుల మధునయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మధునయ్య నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధునయ్య గొప్ప అభ్యుదయ వాది, సంఘ సేవకుడు ఎంతోమందికి అమూల్యమైన సేవలు అందించారని, ఆయన చేసిన సేవలు సజీవంగా ఉంటాయని, ఆయన ఉనికి భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ప్రధాన నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన సదస్సు



**టీ మీడియా,సెప్టెంబర్ 25,గోదావరిఖని :** స్వచ్ఛతా హీ సేవా - 2024 కార్యక్రమంలో భాగంగా వ్యక్తి గత రక్షణ పరికరాలను ఉపయోగించుకోవడంపై నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యక్తి గత రక్షణ పరికరాల ఆవశ్యకత,వాటిని వాడడంలో నిర్లక్ష్యం వహిస్తే సంక్రమించే వ్యాధుల గురించి,కామ్ ఫౌండేషన్ ప్రతినిధులు నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు,కామ్ ఫౌండేషన్ ప్రతినిధి చిన్ని కృష్ణ ,సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్,హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యం

**-మాజీ ఎంపి రావుల.చంద్రశేఖర్ రెడ్డి**



**టీ మీడియా, సెప్టెంబర్ 25, వనపర్తి బ్యూరో :** అధికారం ఉన్నా లేకపోయినా అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రావుల.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి. తన ధాతృత్వంతో నేటి నాయకులకు రాబోవు నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్న రావుల.చంద్రశేఖర్ రెడ్డి.మనసు ఉంటే మార్గం ఉంటది.చేయాల్లన్న తపన ఉంటే భగవంతుడు సహకరిస్తాడు అని నమ్మిన రావుల చంద్రశేఖరరెడ్డి రాజకీయాలలోకి వచ్చిన నాటి నుండి తన శక్తికి మించి అన్నార్థులకు,అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు.నియోజకవర్గంలో పేద విద్యార్థులకు సహాయం చేయడం,చనిపోయిన వారికి అంత్యక్రియలకు ఖర్చులు ఇచ్చి అండగా నిలవడం, ఇబ్బందుల్లో ఉన్న ప్రజలు, నాయకులకు, కార్యకర్తలకు గుప్తంగా సహాయం చేస్తూ కళలను,సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ,ఎంతోమందికి వైద్యం కోసం సహకరిస్తూ శత్రువైన ఆప్యాయంగా పలకరించే నైజం రావుల చంద్రశేఖరరెడ్డి సొంతం.అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కుటుంబములో సభ్యుడిగా మంచి చెడ్డలకు తోడుగా నిలుస్తున్న రావుల చంద్రశేఖరరెడ్డి లాంటి నాయకులు నిజంగా రాబోవు తరాలకు స్ఫూర్తి.మృతుని కుటుంబానికి రావుల చంద్రశేఖరరెడ్డి అండ.22వార్డుకు చెందిన కన్నోజు.రామాచారి నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. కడు పేదవారైన వారి పరిస్థితి గూర్చి మాజీ కౌన్సిలర్ నందిమల్ల. శారద రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన 10,000 /- రూపాయలు రామాచారి భార్య బాలీశ్వరమ్మకు శారద ద్వారా అందించారు.గతములో రామాచారి వైద్యం కోసం,డబల్ బెడ్ రూమ్ మంజూరి,ఆసరా ఫించన్ కోసం సహకరించారు.రామాచారి కుటుంబ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి కి తాము ఎంతో ఋణపడి ఉన్నాము అని ఆయనకు కృతజ్ఞతలు

